Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 110 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 4 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## భారత్‌లో పెరుగుతున్న అంటువ్యాధులు




**న్యూఢిల్లీ:** భారత్‌లో అంటువ్యాధుల వ్యాప్తి క్రమంగా పెరుగుతోంది. ఐసీఎంఆర్ నివేదిక ప్రకారం ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అంటువ్యాధుల వ్యాప్తి 10.7 శాతంగా నమోదవగా.. రెండో త్రైమాసికంలో ఇది 11.5 శాతానికి పెరిగింది. ఐసీఎంఆర్ అధ్యయనంలో భాగంగా దేశవ్యాప్తంగా పరీక్షించిన ప్రతి 9 మందిలో ఒకరిలో సంక్రమిత వ్యాధికారకాలు ఉన్నట్టు తేలింది. ఐసీఎంఆర్ నెట్‌వర్క్ కింద ఉన్న ల్యాబ్‌ల్లో 4.5 లక్షల మందిని పరీక్షించగా 11.1 శాతం మందిలో వ్యాధికారక సూక్ష్మజీవులు ఉన్నట్టు కనుగొన్నారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ (ఏఆర్ఐ) కేసుల్లో ఇన్‌ఫ్లుయెంజా–ఏ, తీవ్రమైన జ్వరం, రక్తస్రావం కేసుల్లో డెంగీ వైరస్, కామెర్ల కేసుల్లో హెపటైటిస–ఏ, డయేరియా కేసుల్లో నోరోవైరస్, అక్యూట్ ఎన్సిఫా లిటిస్ సింద్రోమ్ (ఏఈఎస్) కేసుల్లో హెర్పస్ సింప్లెక్స్ వైరస్ (హెచ్ ఎస్‌వీ)లను టాప్–5 వ్యాధికారకాలుగా గుర్తించారు.

## లండన్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశాలు



**లండన్ :** ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశాలు లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ. లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు. అమరావతి, విశాఖలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించిన సీఎం. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేసిన సీఎం. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన సీఎం చంద్రబాబు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించిన ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న మన లక్ష్యాలను వివరించిన ముఖ్యమంత్రి. రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ముఖ్యమంత్రి.

## ఆదరణ - 3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆదరణ–3 పథకం అమలుపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ–3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ–3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లే దని ఆమె ప్రశ్నించారు. ఆదరణ–3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తి దారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ–2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ–3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ–2 సమయంలో 90 శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ–3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## పార్టనర్ షిప్ సమ్మిట్‌లో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

**- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు ఇప్పటికే సమాచారమిచ్చారు - డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమల రాక - విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం - నవంబర్‌లో ప్రధాన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు - సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్**




**అమరావతి, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14–15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ – 2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనులశాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్ణవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72 మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్‌లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ. 9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**యువగళంలోనే 20లక్షల ఉద్యోగాల హామీ**

నేను యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బోండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు పిల్లలను పెంచి పెద్దచేసింది. తమ ఇద్దరి బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తే చాలని ఆ తల్లి చెప్పింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చా. ఆ హామీని (మిగతా 2వ పేజీలో)

## కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల సమస్య పరిష్కారం : పవన్ కల్యాణ్



**అమరావతి, (రాజధాని వార్తలు):** కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ పెట్టారు. కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ వరకు.. మానవ – వన్యప్రాణుల మధ్య సంఘర్షణ నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి చూపుతోందని పేర్కొన్నారు. ఏపీ సరిహద్దుల్లోని అటవీ పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు చొరబడి చేస్తున్న విధ్వంసాన్ని అరికట్టేందుకు, మానవ – వన్యప్రాణుల సంఘ ర్షణను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతిక వ్యవస్థను ఆవిష్కరించిందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఏఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతో పాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ విధానంతో పనిచేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపు తాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు పవన్ కల్యాణ్. 120 మీటర్ల పరిధి నుంచి 60 మీటర్ల దూరం వరకు సున్నిత ప్రాంతాలను ఈ వ్యవస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. పంటల నష్టాన్ని నివారించడంతోపాటు మనుషులు – ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఒక స్థిరమైన లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## లండన్‌లో ఫలిస్తున్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు

**- రూ.20,000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన హిందుజా - ఈవీ తయారీ - నెట్వర్క్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం - విశాఖ విద్యుత్ కేంద్రంలో మరో 1,600 మె.వా. సామర్థ్యం పెంపు - సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం**



**లండన్ :** లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతున్నారు. సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్‌హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ ఛైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

**ప్రధాన ప్రాజెక్టులు :**

విశాఖలోని హిందూజా సంస్థకు ప్రస్తుతమున్న 1,050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు అదనంగా మరో 1,600 మెగావాట్ల వరకు సామర్థ్యాన్ని విస్తరించనుంది. ఒకొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తుంది. అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈవి ఛార్జింగ్ నెట్‌వర్క్ తీసుకురానుంది. ఇది రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ స్థాపనకు అనంతపురం, కర్నూలు, అమరావతిని హిందుజా పరిశీలించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్–ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## ఎన్డీయే గెలిచినా నితీష్‌కు సీఎం పదవి హుళక్కే.. బీజేపీపై ఖర్గే విమర్శలు

**రాజాపాకార్:** బిహార్‌లో ఎన్డీయే గెలిచినా నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తి లేదని, ఆయనను పక్కకు పెట్టి సొంత పార్టీ నేతకే ఆ పదవిని బీజేపీ కట్టబెడుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన తొలిసారి వైశాలి జిల్లా రాజాపాకార్‌లో సోమవారం నాడు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. సోషలిస్టు అగ్రనేతలైన జయప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, కర్పూరి ఠాకూర్ సిద్ధాంతాలకు నీతీష్ కుమార్ తూట్లు పొడిచారని ఖర్గే విమర్శించారు. మను స్మృతిని నమ్మే మహిళా వ్యతిరేకి బీజేపీతో చేతులు కలిపారని ఆరోపించారు. నితీష్ ఎంత మాత్రం దళితులు, ఓబీసీ, ఈబీసీల ఛాంపియన్ కాదని అన్నారు. నితీష్‌కు ఒక విషయం తెలియడం లేదని, నితీష్‌ను మళ్లీ సీఎం చేయాలని బీజేపీ అనుకోవడం లేదని, ఆయనకు బదులు సొంత పార్టీ విధేయుల్లో ఒకరికి సీఎం పదవి కట్టబెడుతుందని చెప్పారు.

**ఎన్నికలప్పుడే కనిపిస్తారు**

ప్రధానమంత్రి ప్రపంచాన్ని చుట్టేసేందుకు సమయం ఉంటుందని కానీ, దేశంలో ఏ జరుగుతోందో తెలుసుకునే సమయం ఉండదని, ఎన్నికల సమయంలోనే ఆయన కనిపిస్తారని ఖర్గే అన్నారు. మున్సిపల్ ఎన్నికలు వచ్చినా రోడ్లపై మోదీ తిరుగుతూ కనిపిస్తారని, తన కొడుకు పెళ్లి అన్నట్టుగా బిహార్ ఎన్నికల్లో ఆయన బిజీబిజీగా ఉన్నారని ఎద్దేవా చేసారు. మోదీ గుజరాత్‌కు 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నప్పటికీ బిహార్‌కు కానీ, దేశానికి కానీ చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. నితీష్ సీఎంగా రాష్ట్రాన్ని 20 ఏళ్లుగా పాలిస్తున్నా ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని, వలసలను ఆపలేకపోయారని విమర్శించారు. బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం రూ.70,000 కోట్ల మేర కుంభకోణాలకు పాల్పడిందని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు కూడా దీనిని ధ్రువీకరించిందని చెప్పారు. కేంద్రంలోని ప్రభుత్వ శాఖల్లో 50 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిపై మోదీకి ఎలాంటి ఖాతరు లేదని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీపై జనం ఆయనను ప్రశ్నించాలని అన్నారు.

# పార్టనర్ షిప్ సమ్మిట్‌లో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చేందుకు మంత్రులందరం మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులందరం కలసికట్టుగా పనిచేసి బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను తీసుకువచ్చాం. దీనివల్ల గత 16నెలల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయి. సరైన ఎకోసిస్టమ్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని గుర్తించాం. తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నా వారు స్థానికంగా పనిచేయకపోవడానికి అదే ప్రధాన కారణం. అందువల్లే పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిపెట్టాం. ఫలితంగా గత 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు (రూ.10 లక్షల కోట్లు) ఏపీకి వచ్చాయి. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ద్వారా రూ.1.5 లక్షల కోట్లు, దేశచరిత్రలో అతిపెద్ద ఎఫ్ డీఐ గూగుల్ $15 బిలియన్ డాలర్లు, నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ 1.25 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డొమెస్టిక్ ఇన్వెస్టిమెంట్‌లోనే కాకుండా ఎఫ్‌డీఐలలో కూడా ఏపీ నెం.1గా నిలుస్తూ ముందుకు సాగుతోంది.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక**

ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యుపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూకట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి భారీఎత్తున పెట్టుబడులు రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది అనుభవం కలిగిన సమర్థ నాయకత్వం గల ఏకైక రాష్ట్రం. చంద్రబాబులాంటి అనుభవం కలిగిన నేత మరే రాష్ట్రంలో లేరు. ఆయనకు నిరూపితమైన ట్రాక్ రికార్డు ఉంది. 1995లో ఆయన సీఎం అయిన దగ్గరనుండి ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఐఎస్ బీ, సత్యం, కియా వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఆయన నేతృత్వంలోనే వచ్చాయి. చంద్రబాబు గారి విజనరీ లీడర్ షిప్ వల్లే పారిశ్రామిక ప్రగతి సాధ్యమైంది. గతంలో శంషాబాద్‌కు 5వేల ఎకరాలు ఎందుకు అని ఎగతాళి చేశారు. ఈరోజు తెలంగాణా ఆదాయంలో 12శాతం ఆదాయం ఎయిర్ పోర్టు వల్లే వస్తోంది. అటువంటి విజనరీ లీడర్ షిప్ ఈరోజు ఏపీకే సొంతం. 2వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు మనకు మాత్రమే ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీజీ, రాష్ట్రంలో చంద్రబాబుగారి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వారి సమన్వయం వల్లే గూగుల్ లాంటి భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. మోడీ గారితోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ సహకరించారు. ఎన్ఎండీసీ స్లరీ పైప్ లైన్‌కు కేంద్రం అనుమతించడంతో ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రాష్ట్రంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. 3వది రాష్ట్రంలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు. దీనివల్లే పెద్దఎత్తున పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ఆస్ట్రేలియాకి వెళ్లివచ్చాక నాలుగు విదేశీ వర్సిటీలతో చర్చలు జరుపుతున్నాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశోధనలకు జేమ్స్ కుక్ యూనివర్సిటీతో, స్పోర్ట్స్ అభివృద్ధికి గ్రిఫిత్ వర్సిటీతో చర్చలు జరుపుతున్నాం. సోలార్ సెల్, క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కూడా ఇతర వర్సిటీలతో మాట్లాడుతున్నాం. ఈసారి మరింత వేగంగా అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. పార్టనర్ షిప్ సమ్మిట్ లో 2.7లక్షల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల ఉద్యోగాలు కల్పించే సంస్థలకు భూమిపూజ చేయబోతున్నాం. ఈ సమ్మిట్ కేవలం ఒప్పందాల కోసమే కాదు...ఏపీ యువత ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం. ప్రముఖమైన అన్ని సెక్టార్లలో లీడర్ షిప్ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మా ధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్‌గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేక మంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ**

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటివరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్-డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్‌కు వెళ్తున్నాం, నవంబర్‌లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసెస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతం ముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. గూగుల్ ఎనౌన్స్ తర్వాత వైసీపీ కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో పెట్టారు. గూగుల్ వల్ల చెట్లు పెరగవని అన్నారు. తర్వాత వారి నాయకుడు నేనే తెచ్చాను అన్నారు. అటువంటి వారి చర్యలపై ప్రజల్లో చైతన్యం రావాలి. ప్రజలు అన్ని చూస్తున్నారు, వారికి అన్నీ తెలుసు. ఎవరేం చేస్తున్నారో అనుక్షణం మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం. శ్రీకాకుళం ఇన్సిడెంట్ లో ఫేక్ వీడియో వదిలారు. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ వాళ్లు కూడా తెలిసిన కంపెనీలకు చెప్పి రాష్ట్రానికి రప్పిస్తే క్రెడిట్ వారికి ఇస్తా. రాష్ట్రం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దాం... అభివృద్ధి చేసుకుందాం... ముందుకు తీసుకెళ్లదాం. ఇతర రాష్ట్రాల్లో అంతర్గతంగా కొట్టుకుంటారు. బార్డర్ దాటితే రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతారు. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో అలా లేదు. కలిసికట్టుగా వెళితేనే అనుకున్నది సాధించగలుగుతాం. వివిధ కారణాల వల్ల ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో మనం వెనుకబడి ఉన్నాం. ఇప్పుడు వాటిపై కూడా దృష్టి సారించాం.

ఎడ్యుకేషన్ మంత్రిగా ఇండస్ట్రీ టై అప్ చేసి వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం.

**పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్**

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నపుడు అరాచకపాలన చూశాం. ప్రతిపక్ష ఆఫీసులపై దాడులు, హత్యలు అందరం చూశాం. గతంలో మొదటి పేజీలో ఏరోజు చూసినా అవే వార్తలు వచ్చేవి. ఈరోజు పెట్టుబడులు వంటి పాజిటివ్ న్యూస్ వస్తున్నాయి. రాష్ట్రంలో రోడ్లు బాగుచేశాం, ఇటీవల వర్షాలతో కొన్ని రోడ్లు పోయాయి. ఉభయగోదావరి జిల్లాలో వైట్ టాపింగ్‌తో పర్మినెంట్ రోడ్లు వేస్తున్నాం. చంద్రబాబు నాయుడు అంటే ఒక నమ్మకం, ఒక బ్రాండ్... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలే పెట్టుబడులకు ఉపకరిస్తున్నాయి. ప్రజలు ప్రతిపక్షానికి 11సీట్లు ఇవ్వడంతో ప్రజల మనోభావాలు పెట్టుబడిదారులకు అర్థమయ్యాయి. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేశాం.

**క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి**

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. ప్రజలు ప్రతిపక్షానికి 11 సీట్లు ఇవ్వడంతో ఇన్వెస్టర్లకు కాన్ఫిడెన్స్ వచ్చింది. అరాచక పాలనవల్లే వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అడ్డగోలుగా మాట్లాడటం వల్లే ప్రజలు అటువంటి తీర్పు ఇచ్చారు. పీపీఏలు రద్దుచేయడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. 10వేల కోట్ల అప్పు మనపై పడుతోంది. ఆ సమస్య ఎలా పరిష్కరించాలో అర్థంకావడం లేదు. పీపీఏలు రద్దుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టారు.

దీనివల్ల ఏపీ యువకులు, ప్రజలు నష్టపోయారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13 వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్‌లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## లైవ్లీహుడ్ ప్రోమోషన్ సెల్ (ఎల్‌హెచ్‌పీ సెల్) రాష్ట్రస్థాయి వర్క్‌షాప్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** పట్టణ ప్రాంత పేదరిక నిర్మూలన మిషన్ ఆధ్వర్యంలో, పట్టణ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జీవనోపాధి ప్రోత్సాహక కేంద్రంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రం వద్ద నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్, ప్రధాన అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, టెక్నికల్ నిపుణులు, ఎల్‌హెచ్‌పి సెల్ సిబ్బంది మరియు భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి "ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త" లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎల్‌హెచ్‌పి సెల్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు తమ ఆసక్తి ప్రకారం జీవనోపాధి అవకాశాలకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. LHP Cell ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు, బ్యాంక్ లింకేజీలు, గ్రౌండింగ్ వివరాలు రియల్ టైమ్‌లో ట్రాక్ చేయవచ్చు. అక్టోబర్ 31, 2025 నాటికి మొత్తం 36,454 జీవనోపాధి ప్రతిపాదనలు అందాయి. రిటైల్ / ట్రేడింగ్ – 42.3%, మాన్యుఫ్యాక్చరింగ్ – 29.7%, సర్వీస్ – 26.7%, అగ్రికల్చర్ – 1.3%. బ్యాంక్ లింకేజీ మరియు ఇతర పథకాల ద్వారా 5,573.57 కోట్లు ఆర్థిక సహాయం మంజూరైంది. 27 ఎంఓయూలు ప్రముఖ సంస్థలతో CSC, APTDC, సారా ప్రాజెక్ట్స్, నిపుణా HDS, VMM, డీబీఆర్‌సీ, రిలిష్ ఫుడ్స్, చాయ్ రాస్తా మొదలైన సంస్థలతో సంతకం చేయబడి 480.93 కోట్లు పెట్టుబడులు, 50,000 SHG మహిళలకు లబ్ధి కలిగించనున్నాయి.

ఫలితాలు:

జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులను డిసెంబర్ 31, 2025 లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లా 300 నుండి 500 దరఖాస్తులు నెలవారీగా ప్రాసెస్ చేయాలి. రాష్ట్ర డ్యాష్‌బోర్డ్ ద్వారా పనితీరు పర్యవేక్షణ జరుగుతుంది. అన్ని భాగస్వామ్య సంస్థలు, బ్యాంకర్లు, సిబ్బంది సమన్వయంతో "ఏ దరఖాస్తు పెండింగ్ కాకూడదు" అన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రతి కుటుంబం ఒక వ్యాపారవేత్త అనే ముఖ్యమంత్రి దృష్టికోణాన్ని సాధించడానికి, డిజిటల్ పద్ధతులు, నైపుణ్యాభివృద్ధి మరియు ఆర్థిక లింకేజీల ద్వారా ఒక లక్ష SHG కుటుంబాలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని MEPMA మరోసారి ధృవీకరించింది. ఈ మీటింగ్ నందు గౌరవ మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్, అదనపు మిషన్ డైరెక్టర్, రాష్ట్ర మిషన్ మేనేజర్లు, ఎస్ ఎం సి, టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లు, ట్రైనింగ్ డీఆర్పీలు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ సమావేశంలో పాల్గొని వ్యూహాత్మక మార్గదర్శనం మరియు మద్దతును అందించారు. ఈ సమావేశంలో పలు సంస్థలు తమ వినూత్న ప్రాజెక్టులను వివరించేందుకు హాజరయ్యారు. ముఖ్యమైన పాల్గొనేవారిలో వాసవ్య మహిళా మండలి నుండి బి. కీర్తి, రిలిష్ ఫుడ్ ప్రొడక్ట్స్ నుండి వై.శశిధర్ రెడ్డి, CSC సర్వీసెస్ తరఫున ఎస్.డి. సైదావలి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి డా.లజ్వంతి నాయుడు, చాయ్ రాస్తా నుండి కిరణ్ కుమార్, సారా ప్రాజెక్ట్ (తృప్తి కాంటీన్) నుండి సైనాథ్, ఈజీమార్ట్ నుండి బోస్, నిపుణా జాబ్ మేళా నుండి హర్ష రెడ్డి, ఆక్వారిస్ట్ నుండి వీరబాబు బాబు మరియు దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ నుండి శ్యామ్యేల్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. వీరి భాగస్వామ్యం చర్చలను విలువైన దృక్పథాలతో సమృద్ధిగా చేసి, సమిష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ, సమాజ ఆధారిత అభివృద్ధికి విభిన్న నమూనాలను ప్రదర్శించింది.

## ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు


**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ ను ఐ.జె.యు, ఎ.పియు.డబ్ల్యూ, జె నేతలతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తుతం మీడియాలో నెలకొన్న పరిస్థితుల గురించి, పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందరరావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర అధ్యక్షుడు



ఐ.వి.సుబ్బారావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత

### - రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించిన మంత్రి - హోం మంత్రికి ప్రజల నుంచి అభినంధనల వెల్లువ





**యలమంచిలి, (రాజధాని వార్తలు):** కష్టమంటే చాలు క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే హోంమంత్రి అనితమ్మ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. యలమంచిలి సమీపంలో రోడ్డుప్రమాదం జరిగింది. అదే సమయంలో విశాఖపట్నం నుంచి నక్కపల్లి వెళ్తున్న అనితమ్మ ఘటన చూసి చలించిపోయారు.

కాన్వాయ్ ఆపి స్వయంగా వారిని కాపాడేం దుకు శ్రమించారు. క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు దగ్గరుండి వాహనాల్లో వారిని యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. స్వయంగా క్షతగాత్రులకు సాయం చేస్తూ వారిని అంబులెన్సుల్లోకి ఎక్కించడమే కాకుండా సిబ్బందికి సూచనలిస్తూ వారిని వేగంగా ఆస్పత్రికి తరలించారు.

వెంటనే యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. దగ్గరుండి మరీ వారి వైద్యసేవలను పరిశీలించారు. అమ్మలా మారి వారికి సపర్యలు చేస్తూ.. వారిలో ధైర్యం నింపారు. ఓ సామాన్య మహిళలా మారి గాయపడిన వారికి సపర్యలు చేస్తూ, వారిని ఓదారుస్తూ నిలబడిన హోంమంత్రిని చూసి ప్రజలు నాయకురాలంటే ఇలా ఉండాలి అని అభినందిస్తున్నారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదం..చంద్రబాబు, లోకేష్ సంతాపం



**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచి వేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు.

**కలచి వేసింది : చంద్రబాబు**

'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

**లోకేష్ ట్వీట్...**

తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టడంతో పలువురు మృత్యువాత పడటం హృదయం ద్రవించిపోయింది. మృతులకు అశ్రు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేస్తున్నాను. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. కాగా.. చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 20కి చేరింది. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరికాసేపట్లో మృతదేహాలను పోస్టుమార్టం పూర్తికానుంది. ఆర్టీసీ బస్సును కంకర లోడ్‌తో ఉన్నలారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మొదట 17 మంది చనిపోయినట్లు సమాచారం రాగా... ఆ తరువాత మృతుల సంఖ్య పెరిగి 20కు చేరింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మృతుల కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి చేరుకుంటున్నారు. తమ వారి మృతదేహాలను చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రతీ ఆడపిల్ల చదువుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. మంత్రికి గ్రామస్తులు, అధికారులు, విద్యార్థులు ముందుగా ఘనస్వాగతం పలికారు. మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15.58 లక్షల పి.ఎం.శ్రీ నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను, అదేవిధంగా రూ.43లక్షల అంచనాతో కెజిబివి పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యతాంశమని పేర్కొన్నారు. దానిలో బాలికా విద్యకు మరింత ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతీ బాలిక చదువుకోవాలని ఆయన కోరారు. క్రీడా సౌకర్యాలను సైతం మెరుగుపరుస్తున్నామని చెప్పారు. అన్ని రంగాల అభివృద్ధి పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కెజిబివిలు బాలికలకు వరంగా మారాయని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి గాదె శ్రీనివాసులనాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష ఏపీసి ఏ. రామారావు, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు,, పిఏసిఎస్ చైర్మన్ లెంక బంగారు నాయుడు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, సర్పంచ్ రామలక్ష్మి, డిప్యూటీ డిఇఓ మోహన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్ పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గంటా రవితేజ

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని టిడిపి యువ నాయకులు గంటా రవితేజ తన కుటుంబంతో శుక్రవారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భీమిలిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కొత్తగా వస్తున్న ప్రాజెక్టుల గురించి పవన్ కళ్యాణ్ రవితేజకు వివరించారు భీమిలి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు ప్రజల సమస్యల పరిష్కారం మరియు యువతలో చైతన్యం కలిగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు. భీమిలిలో గంటా రవితేజ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి ఆరా తీసి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిస్తున్న కృషిని అభినందిస్తూ ఇలాగే కొనసాగాలని ప్రోత్సహించారు.

# చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వనమా జన్మదిన వేడుకలు






**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా చుంచుపల్లి మండలంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వనమా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత మాజీ మంత్రి వనమా కి దక్కుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, నవతన్, మాజీ ఉప సర్పంచలు దుర్గేష్, శ్రీహరి, నాయకులు రాజా, పోకల నగేష్, గోవిందు, శివ, కనుకుంట్ల రవి, బబ్లు, గడ్డం వెంకటేశ్వర్లు, పులి, మల్లయ్య, శంకర్, గోపి, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోనేటి చెరువులో గుర్తు తెలియని మృతదేహం : ఎస్సై యు.మహేష్





**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని గొట్లాం గ్రామంలో గల కోనేటి చెరువులో శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు ఎస్సై యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండవచ్చునని, ఇతను నలుపు రంగు ఆఫ్ ప్యాంట్, నలుపు, నీలం గీతలు గల నీలి వర్ణం ఫుల్ హాండ్స్ షర్టు ధరించి ఉన్నట్లు ఎస్.ఐ యు మహేష్ అన్నారు.

మృతదేహాన్ని విజయ నగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. మృతదేహం ఆనవాళ్లు గుర్తించినవారు 9121109462 మొబైల్ నెంబర్‌కి తెలియ చేయవలసిందిగా కోరారు.

# కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిరమ్మ

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** కాశీబుగ్గలో ఉన్న విజయ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటనలో 10మంది భక్తులు చనిపోవడం పలువురికి గాయాలపాలవడం నన్ను తీవ్రంగా కలిచి వేసిందని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం, ఏకాదశి శనివారం కావడంతో వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని ముందుగా అధికారులు ప్రజల కోసం మౌలిక వసతులు కల్పించినట్లయితే ఇంత ప్రమాదం జరిగేది కాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని ఆమె కోరారు పదిమంది మృత్యువాత పడడం తననెంతో కలిచి వేసిందని బాధాకరం వ్యక్తం చేశారు.



# మొదటిరోజే శతశాతం పింఛన్లను పంపిణీ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి - పట్టణంలో పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్ - కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ






**విజయనగరం, (రాజధాని వార్తలు):** 1వ తేదీనే శతశాతం పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక 49వ డివిజన్‌లోని కంటోన్మెంట్‌లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి శనివారం జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టారు. మంచానికే పరిమితమైన దివ్యాంగురాలు వారణాసి పద్మావతి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు.

అనంతరం మరికొందరు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పించన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. స్థానిక డిఆర్‌డిఏ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు.

అప్పటివరకు 65 శాతం పంపిణీ జరిగిందని, తొలిరోజే 90 శాతం వరకు పంపణీ చేస్తున్నామని డిఆర్‌డిఏ ఏపిడి కె.సావిత్రి కలెక్టర్‌కు వివరించారు. ప్రతీ అరగంటకు తమకు సమాచారం పంపాలని, సాయంత్రానికి శతశాతం పంపిణీ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్యత

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - బొండపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు





**బొండపల్లి, గజపతినగరం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తనిస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రతీ ఆడపిల్లా చదువుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. బొండపల్లి, గజపతినగరం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. మంత్రికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలోని త్రాగునీటి పథకాన్ని ప్రారంభించారు. సుమారు రూ.125.40 కోట్ల అంచనా వ్యయంతో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేశారు. అనంతరం రూ.1.92 కోట్లతో నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికల హాస్టల్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గజపతినగరం మండలం మరుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎంశ్రీలో భాగంగా రూ.15.58 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించారు. అదేవిధంగా రూ.43లక్షల అంచనాతో కెజిబివి పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్య తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యతాంశమని పేర్కొన్నారు. దానిలో బాలికా విద్యకు మరింత ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రతీ బాలికా చదువుకోవాలని ఆయన కోరారు. కెజిబివి పాఠశాల భవనం 2019 నాటికే పూర్తయినప్పటికీ, కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.15లక్షలు వెచ్చించి చిన్నచిన్న మరమ్మతులను చేయించి ప్రారంభిస్తున్నామని చెప్పారు. క్రీడా సౌకర్యాలను సైతం మెరుగుపరుస్తున్నామని చెప్పారు. అన్ని రంగాల అభివృద్ధి పట్లా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కెజిబివిలు బాలికలకు వరంగా మారాయని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, ఏఎంసీ చైర్మన్ పి.గోపాల్ రాజు, పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరాజు,డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్ష పిఓ డాక్టర్ రామారావు, టీడిపి మండల అధ్యక్షులు రాపాక అచ్చంనాయుడు, మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం : డిప్యూటీ డి.ఈ.ఓ మోహన్ రావు




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన్ రావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నియోజకవర్గస్థాయి వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగివున్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయి అన్నారు. అనంతరం ఆయన పదవ తరగతి విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థినీలను ప్రశ్నించారు. వారికి పలు సూచనలు చేశారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కే.హారిక, పి దీక్ష, జే.పవన్ కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 బి.సాయి చక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ. పైడితల్లి, సి.ఆర్పి రెడ్డి, వివిధ మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రమాణాల్లేని నేటి విమర్శ

కవి లేదా రచయిత తీసుకున్న వస్తువు అందరిచేత ఆమోదం పొందాలని భావించి రచనకు పూనుకుంటాడు. ఎక్కువమంది పాఠకులు దాన్ని ఆమోదించినప్పుడు ఆ రచన విలువ పెరుగుతుంది. ఆ విలువను ఖరారు చేయగలిగిన వాడు విమర్శకుడు. విమర్శకుడు ఒక రచనను అంచనా వేయడంలో సాహిత్య విలువలను, సామాజిక విలువలను దృష్టిలో ఉంచుకోవాలి. ఒక రచనను విమర్శ చేసే సందర్భంలో విమర్శకుడు ఏ ప్రలోభాలకు లొంగని న్యాయమూర్తి పాత్ర పోషించాలి. రచనని ఆకాశానికి ఎత్తేస్తూ వ్యాసం రాయడం విమర్శ కాదు. రచనను పాతాళానికి తోసేస్తూ మాట్లాడటమూ విమర్శ కాదు. ప్రతి రచనా ప్రభావవంతంగా ఉండాలని రచయితలు ఆశిస్తారు. కొన్ని సందర్భాల్లో రచన ప్రభావంతంగా లేనప్పుడు, రచయిత ఉన్నతిని కోరుకునే విధంగా విమర్శకుడి భాష ఉండాలి. గత పదిహేను సంవత్సరాలుగా తెలుగు విమర్శను పరిశీలించినప్పుడు సరికొత్త సిద్ధాంతాల ప్రకటనలు ఏమీ లేవని అర్థమవుతుంది. కేవలం మార్క్సిస్టు విమర్శ, ద్రవాధునికత, పోస్ట్ మోడర్నిజం ప్రాతిపదిక మీదగా మాత్రమే చాలామంది విమర్శకులు వ్యాసాలు రాస్తున్నారు. ఆ వస్తున్న వ్యాసాల్లోనూ సారం తక్కువ. ఈ కాలపు సాహిత్య విమర్శలో కేవలం విశ్లేషణ మాత్రమే మనం చూస్తున్నాం. మరి కొంతమంది కేవలం లోపాలు చెప్పడం మాత్రం విమర్శ అనే భ్రమలో ఉన్నారు. ఏదైనా ఒక విమర్శను చేసినప్పుడు అందులో విమర్శకుడు తన పరికరాలు ఏమిటో, నిరూపణలు ఏమిటో చెప్పాలి. సాహిత్య విమర్శలలో వివరణలు ఉండవచ్చు. విశ్లేషణ ఉండవచ్చు. వివేచన ఉంటుంది. సమన్వయం ఉంటుంది. మూల్యాంకనము ఉంటుంది. ఇట్లాంటి లక్షణాలు కలిగిన విమర్శకులు రావాలి. సాహిత్య వికాసంలో విమర్శ ఒక భాగం. ఒక కవిత సంపుటిని లేదా కవిత్వాన్ని విలువ కట్టడానికి ఇవాళ విమర్శకులు కొత్త ప్రమాణాలను రూపొందించినట్లు కనబడదు. కేవలం వస్తువు, భాష, అభివ్యక్తి, శిల్పం ఈ నాలుగు మాటలతో వ్యాసం రాస్తే అది విమర్శ అని సాహిత్య లోకంలో ఇప్పుడు చెలామణిలో ఉంది. గతంలో విమర్శకులు ఒక రచనను అంచనా వేసే క్రమంలో కొన్ని ప్రమాణాలను, సిద్ధాంతాలను పాటించేవారు. కట్టమంచి రామలింగారెడ్డి దగ్గర నుంచి త్రిపురనేని మధుసూదన రావు వరకు విమర్శ పద్ధతిగా సాగింది. ఆ తర్వాత వచ్చిన అనేకమంది విమర్శకులు ఆ పునాదిగా మాట్లాడారు కానీ కొత్త సిద్ధాంతాలను ప్రకటించడం లేదా సరికొత్త పరికరాలను అన్వేషించడం చేయలేదు. ప్రాచీన సాహిత్యాన్ని అంచనా వేయడానికి అనేకమంది తెలుగు విమర్శకులు పూనుకుని ప్రణాళిక ఇచ్చారు. ఆ తర్వాత అభ్యుదయ సాహిత్య విమర్శ, దళితవాద విమర్శ, స్త్రీవాదవిమర్శ, ప్రాంతీయ వాదం వీటిల్లో కూడా కొంతమేర కృషి జరిగింది. ప్రపంచీకరణ ప్రభావం కూడా విమర్శలో కనిపించింది. జి. లక్ష్మీనరసయ్య దళిత కళాతత్వ విమర్శలోనూ దేశీయ మార్క్సిజం ఆలోచన చేశారు. మేడిపల్లి రవి కుమార్ తనదైన కోణాల నుంచి విమర్శ చేశారు కానీ ఆయన ఎక్కడ దాన్ని సమగ్రంగా రాత రూపంలో తీసుకు రాలేదు. పాపినేని శివశంకర్ ద్రవాధునికత మీద మాట్లాడారు. రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మార్క్సిస్ట్ పునాదుల మీద మాట్లాడారు. తిరుపతి రావు ఆధునికోత్తరవాదం గురించి చర్చించారు. సీతారాం పర్యావరణ కోణంలో సాహిత్య విమర్శకు కృషి చేస్తున్నారు. అయితే ఈ కాలంలో విమర్శ పరిస్థితి ఏంటి? విమర్శకుడు అనే భ్రమలో వ్యాసాలు రాస్తున్న వాళ్ల పరికరాలు ఏమిటి? తమవైన సిద్ధాంతాల ప్రాతిపదిక ఏమైనా ఉందా? సాహిత్య విమర్శకి సిద్ధాంత భూమిక వుండి తీరాలి. అప్పుడే కళకి సంబంధించిన లోతులనీ ఎత్తులనీ విశ్లేషణ చేయగలం. ఇందుకు భిన్నంగా తక్షణ స్పందన కోసం విమర్శ పేరుతో సామాజిక మాధ్యమాలలో వ్యాసాలు రాయడం చూస్తున్నాం. ఒక రచన మీద స్పందన విమర్శ రూపంలో తెలపడం తప్పు కాదు గానీ, మాట్లాడుతున్న వారి భూమిక ఏంటో స్పష్టంగా తెలియాలి. తీవ్రమైన అధ్యయనం తర్వాత మాత్రమే విమర్శ రంగంలోకి అడుగు పెట్టాలి. మారుతున్న సమాజంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న విమర్శను కూడా మనం స్వీకరించాలి. ఐతే అది విమర్శ అయి ఉండాలి. కువిమర్శ కాకూడదు. సమీక్ష పాఠకుడిని రచన దగ్గరకు తీసుకెళ్లగలదు. కానీ విమర్శ రచనని పాఠకుల లోపలికి తీసుకెళ్లగలగాలి. మారుతున్న సామాజిక విలువలను, మానవ సంబంధాల్లోని అసమతుల్యతను మన సాహిత్యం కళాత్మకంగా చిత్రీకరించగలుగుతుందా లేదా వంటి పరిణామాల మీద విమర్శకుడు దృష్టి పెట్టాలి. విమర్శకుడు రచన కంటే ముందుండాలి. గత పదిహేను సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో జరిగిన అనేక పరిణామాలను సాహిత్యం చిత్రీకరించగలిగిందా? కేవలం సాహిత్య విలువలు కలిగిన రచనలు మాత్రమే వచ్చాయా? సాహిత్యంలో సమాజం ఎట్లా ప్రతిబింబించింది? సౌందర్యాత్మక రచనల ప్రతిఫలనాలు ఏమిటి? ఈ కాలపు విమర్శకులు ఎట్లాంటి సాధనాలతో అంచనా వేయగలిగారో, వేయగలరో చూడాలి. సృజన ఉంటేనే విమర్శ. ఒక కాలపు సృజన లేదా ఒక రచయిత సృజన ఆధారంగానే విమర్శ పరికరాలను సిద్ధం చేసుకోవాలి.

## కరపలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి రథోత్సవం






**కరప, (రాజధాని వార్తలు):** కరప మండల కేంద్రంలో దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు, భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమైన రథయాత్రతో గ్రామమంతా భక్తి శోభతో మార్మోగింది. గృహిణులు రంగురంగుల ముగ్గులతో వీధులను అలంకరించగా, భక్తులు పూలతోరణాలు, పండ్లు సమర్పించి మంగళ హారతులతో స్వామి రథానికి ఘన స్వాగతం పలికారు. రథయాత్ర మార్గమంతా భజనలు, మహిళల కోలాటం నృత్యాలు, హరినామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ "కార్తీక మాసం ఏకాదశి రోజు 2018లో తొలిసారిగా రథోత్సవాన్ని ప్రారంభించాం.

అప్పటినుంచి స్వామి అనుగ్రహంతో, గ్రామ ప్రజల ఆశీస్సులతో ఇది మా వార్షిక ఆనవాయితీగా మారిందని తెలిపారు. భక్తిగీతాలు, హరినామ సంకీర్తనలు, శబరిమలయ్య శోభాయా త్రతో కరప గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంలా మారిపోయింది. ఈ రథోత్సవంలో సుమారు 200 మంది మాలధరించిన అయ్యప్ప స్వాములు, భవానీలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కరప ఎంపీడీఓగా జటావల్లభుల శ్రీనివాస్






**కరప, (రాజధాని వార్తలు):** కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా జటావల్లభుల శ్రీనివాస్ నూతన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన బి.కృష్ణగో పాల్ అనారోగ్యంతో మృతి చెందగా డిప్యూటీ ఎంపీడీఓ సలాది వెంకట శ్రీనివాసరావు ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా ఉన్న జటావల్లభుల శ్రీనివాస్‌కు పదోన్నతి లభించడంతో కరప మండలంలో ఎంపీడీఓగా నియమితులయ్యారు. ఆయన ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సలాది వెంకట శ్రీనివాసరావు వద్ద నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి సమగ్రంగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శులు యు.నిర్మలాదేవి, పి.ఉమామహేశ్వరి, కే.వరజ, వీరభద్రరావు, పరిపాలనాధికారి ఎల్.బి.నరసింహం, సీనియర్ అసిస్టెంట్ తలాటం సుబ్రహ్మణ్యం, టైపిస్ట్ కార్తిక్, వన్నం భాస్కర్, త్రిమూర్తులు, శ్రీనివాస్‌తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని కొత్త ఎంపీడీఓ శ్రీనివాస్‌ను అభినందించారు.

## చెరువు కాలుష్యం నుండి రక్షించండంటూ వినతి





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపాలిటీ శివారు కోదండరామపురం వాసులకు కక్కి దొడ్డి చెరువు కాలుష్యం నుండి ముక్తి కల్పించాలని సామర్లకోట మండల తహసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యలకు ఆ ప్రాంత వాసులు ఫిర్యాదులు చేశారు. కోదండరామపురం జై భీమ్ యంగ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కమిషనర్లను కలిసి చెరువు సమస్యను వివరించారు. చేపల చెరువుగా మున్సిపాలిటీ ఫిషర్మెన్ సొసైటీకి లీజుకి ఇవ్వడంతో పెంపకందారులు రెండు రోజులకు ఒకసారి చనిపోయిన కోళ్లను చేపలకు మేతగా వేస్తున్నారని దాంతో చెరువు నీటి నుండి తీవ్ర దుర్వాసన వచ్చి కోదండరాంపురం ప్రజలు అంటురోగాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ చెరువులో నీటిని పశువులకు త్రాగునీరుగాను, సమీప స్మశానంలో అంత్యక్రియలు చేసిన వారు స్నానాలకు ఉపయోగిస్తారని, రెండు రోజులకు ఒకసారి చనిపోయిన కోళ్లను చెరువులో మేతగా ఫిషర్మాన్ కోఆపరేషన్ సొసైటీ వాళ్ళు వేయడంతో తీవ్ర అనారోగ్యాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కోళ్ళ పరంగా తీసుకు వచ్చి చెరువులో మేతగా వేయడం వల్ల కోళ్లు బాగా కుళ్ళిపోయి తీవ్ర దుర్వాసన వస్తూ పశువులకు సైతం నీరు త్రాగడానికి వీలు లేకుండా తయారైంది అన్నారు. రోగాలు ప్రజలే ప్రమాదం ఉందన్నారు. తక్షణవే పరిశీలించి కోదండరాంపురం వాసులకు అనారోగ్య సమస్యల నుండి విముక్తి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. తొలుత తహసిల్దార్ అనంతరం కమిషనర్లను కలిసి వారు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముమ్మిడి రమణ, కార్యదర్శి సత్తిబాబు, శ్రీను, వినోద్, కన్నాబత్తుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి స్పందిస్తూ తక్షణమే ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ వారికి నోటీసులు ఇచ్చి సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

## కృష్ణ మందిరం పాఠశాలలో అద్భుత ప్రదర్శన





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎంసీపీఎస్ కృష్ణ మందిరం ప్రాథమిక పాఠశాల నందు ప్రముఖ ఇంద్రజాలికుడు నెల్లూరు అర్బన్ మండలం విద్యాశాఖ కార్యాలయం నందు రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎఫ్ సెల్వ కుమార్ అద్భుతమైన ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాజా రహమతుల్లా ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మంత్ర ముగ్ధులయ్యారు. ఇంద్రజాలికుడు వివిధ రకాల మాయాజాలాలు చూపిస్తూ విద్యార్థులను ఆశ్చర్యపరిచారు. ఆయన ప్రదర్శనలో విద్యార్థులకు నీళ్లు తాగించి చెవి ముక్కు ద్వారా నీటిని బయటకు తీయడం, గాలి నుండి పువ్వులు తీయడంటి, ఇసుక నుండి మిచ్చెర్ తయారు చేయడం వినూత్న, మనిషి ఆత్మ ద్వారా గంట కొట్టించడం వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన "ఇంద్రజాలం కేవలం వినోదం మాత్రమే కాకుండా, మన మనసును చురుకుగా ఉంచే కళ" అని అన్నారు. పాఠశాల నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి గోవిందు, పి మంజుల, గిరిజా కుమారి, పి సుప్రజా, మరియు బోధనా తన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైద్య విద్యకు విఘాతం కలిగించింది కూటమి ప్రభుత్వమే




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యకు విఘాతం కలిగించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పెద్దాపురం నియోజకవర్గ వైసిపి పరిశీలకులు వాసిరెడ్డి జమీల్, పెద్దాపురం ఇంచార్జి దవులూరి దొరబాబులు అన్నారు. పెద్దాపురం మండలం ఆర్.బి కొత్తూరు, రాయభూపాలపట్నం, చిన్న బ్రహ్మదేవం గ్రామాల్లో పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో వైద్య కళాశాలలను పి పి పి పద్ధతిలో ప్రైవేటుకు అప్పగించడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన రచ్చబండ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్య విద్యను పేద కుటుంబాల పిల్లలకు అందజేసేందుకు వైద్య కళాశాలలను స్థాపిస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటుకు అప్పగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఇనుకొండ వీర విష్ణు చక్రం, గోలి రామారావు, యుంద్రు సత్తిబాబు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ అమలాపురం నూతన డిపో మేనేజర్‌గా డి.ఎల్.ఎస్ శర్మ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో నూతన డిపో మేనేజర్‌గా డి.ఎల్.ఎన్.శర్మ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆర్టీసీ హౌస్/ హెడ్ ఆఫీస్, విజయవాడలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) గా విధులు నిర్వహించి పదోన్నతిపై డిపో మేనేజర్‌గా అమలాపురం డిపోకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు అమలాపురం డిపో ఇన్చార్జి మేనేజర్‌గా పనిచేసిన రావులపాలెం డిపో మేనేజర్ వై.వి.యన్.కుమార్ శనివారం శర్మకు చార్జ్ అప్పగించారు. అనంతరం డిపోలో అన్ని విభాగాలను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడి డిపోను అభివృద్ధి పథంలో నడిపించుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ అసోసియేషన్ల నాయకులు, డిపో సిబ్బంది, హైర్ బస్ ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో బురద మట్టితో రోడ్డు నిర్మాణ పనులు

**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడుపల్లి గ్రామం (ఎన్టీఆర్ కాలనీ)లో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయటకు తీర్మానం అయితే, బురద మట్టి రహదారి ఏర్పాటు చేస్తూ అనుమతులు ఉన్నాయి అని గ్రామ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారు. అదేవిధంగా కొంతమంది వారి సొంత స్వలాభావాల కోసం, వారు లబ్ధి పొందే దానికోసం కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను తప్పుదోవ పట్టిస్తూ వారికి నచ్చినట్టు వ్యవహరిస్తూ పనులు నిర్మాణం చేస్తున్నరని పి.ఆర్.ఏ. ఈ చంద్రశేఖర్‌కి గ్రామ ప్రజలు తెలియపరచగా కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. అదేవిధంగా ఎన్టీఆర్ కాలనీలో గుక్కెడు నీరు కోసం గ్రామస్తులు పెట్టె ఆర్తనాదాలు మండల అధికారులకు కనీసం వినిపించడం లేదని, గతంలో 2001లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరస నాయుడు పల్లి గ్రామస్థులకు 41మంది దళితులకు ఇంటి స్థలాలు అధికార పూర్వకంగా కేటాయించడం జరిగింది. మరల టిడిపి అధికారంలో 2014లో ఆ కుటుంబాలకు ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు ఆ గ్రామానికి ఎన్టీఆర్ కాలనీ అని పేరు కూడా పెట్టారు, అయితే గ్రామంలో ఉండటానికి ఇల్లు సదుపాయం కల్పించారు కానీ, త్రాగడానికి నీరు, కరెంటు, రోడ్లు సదుపాయాలు లేవు. ఈ విషయంపై గ్రామస్తులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులకు పలుమార్లు అర్జీ ఇచ్చిన ఫలితం శూన్యంగా మారింది. అధికారులకు కనుచూపు మేరలో ఉన్న డక్కిలి ఎన్టీఆర్ కాలనీ ఎందుకు కనిపించడం లేదన్నది ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. ఆ గ్రామ ప్రజలు చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయలు చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయిన సమయంలో ప్రభుత్వం ఆ గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టమని ఓ కాంట్రాక్టర్ కు అప్పగిస్తే ఆ కాంట్రాక్టర్ దళితులు ఏమి మాట్లాడలేరని,ఏం చేసినా చెల్లిబాటవుతుందని, చెరువులో ఉన్న బురద మట్టి తీసుకొచ్చి ఆ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఈ విషయంపై పి.ఆర్.ఏ.ఈ చంద్రశేఖర్ కు తెలియపరచగా కనీసం పట్టించుకోకపోవడంపై గ్రామంలో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి డక్కిలి మండలం ఎన్టీఆర్ కాలనీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తిగా పరిశీలించి మంచి గ్రావెల్ మట్టితో రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# అలా ఇరుక్కుపోయిన రాజా సాబ్!



ఎంత పెద్ద స్టార్ హీరో సినిమాకైనా, ఎంత భారీ బడ్జెట్ సినిమాకైనా ప్రమోషన్లు చాలా కీలకం. చిత్ర సక్సెస్‌లో ప్రమోషన్లు ఎంతో కీలక పాత్ర వహిస్తాయి. యావరేజ్ సినిమాను హిట్టుగానూ, హిట్ సినిమాను సూపర్ హిట్‌గా మార్చడంలోనూ ప్రమోషన్స్ ఎంతో సహాయపడతాయి. అందుకే చాలా మంది దర్శక నిర్మాతలు షూటింగ్‌తో పాటూ ప్రమోషన్స్‌కు కూడా టైమ్‌ను కేటాయించి తమ సినిమా గురించి గ్రౌండ్ లెవెల్ ఆడియన్స్‌కు కూడా తెలిసేలా చేస్తుంటారు. అలా అని అన్నీ సినిమాల ప్రమోషన్లు ఒకేలా ఉండవు. కొందరు ప్రమోషన్లను కూడా చాలా కొత్తగా ప్లాన్ చేస్తూ మారు మూల ప్రాంతాల్లోని వాళ్లు కూడా తమ సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తే మరికొందరు మాత్రం పాత పద్ధతుల్నే ఫాలో అవుతూ తమ సినిమాలకు క్రేజ్‌ను పెంచుతూ ఉంటారు. అయితే ఒక్కో ఇండస్ట్రీకి ఒక్కో ప్రమోషనల్ స్టైల్ ఉంటుంది. టాలీవుడ్, బాలీవుడ్ ప్రమోషన్స్ స్టైల్ వేర్వేరు ఈ ప్రమోషన్స్ కోసం టాలీవుడ్ ఓ స్టైల్ ను ఫాలో అయితే, బాలీవుడ్ మరో స్టైల్‌ను ఫాలో అవుతూ ఉంటుంది. టాలీవుడ్‌లో రిలీజ్‌కు ముందు కేవలం లిరికల్ సాంగ్స్, టీజర్, పోస్టర్లనే ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేస్తుంటారు. కానీ బాలీవుడ్‌లో సినిమా రిలీజ్‌కు చాలా ముందుగా పాటలు ఇస్తూ ఆడియన్స్‌ను ఎట్రాక్ట్ చేస్తూ ఉంటారు. అయితే ఈ రెండు స్టైల్స్ మధ్య ఇప్పుడో భారీ బడ్జెట్ సినిమా ఇబ్బందుల్ని ఫేస్ చేస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న ది రాజా సాబ్ సినిమా కోసం నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూటర్ అయిన అనిల్ తదానీ బాలీవుడ్ స్టైల్ ప్రమోషన్స్‌ను చేయాలని భావిస్తున్నారట. బాలీవుడ్, టాలీవుడ్ లో ప్రమోషన్స్ స్టైల్ వేరవడం వల్ల ఈ రెండింటి మధ్యలో ప్రభాస్ సినిమా ఎలాంటి పబ్లిసిటీ లేకుండా ఇరుక్కుపోయింది. అయితే విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ మాత్రం ఏదొకటి చేసి సినిమాను రిలీజ్ చేయండి మహాప్రభో అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ చిత్ర నిర్మాతలను వేడుకుంటున్నారు. కాగా ది రాజా సాబ్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ కావాల్సి ఉండగా, మరోసారి కూడా ఈ సినిమా వాయిదా పడే అవకాశాలున్నాయని పుకార్లు వినిపిస్తున్నాయి.

# ధనుష్ 'అమరన్'.. బుట్ట బొమ్మకు ఛాన్స్..?



కోలీవుడ్ స్టార్ ధనుష్ రీసెంట్‌గా ఇడ్లీ కొట్టు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఐతే ఆ సినిమా రిజల్ట్ ఊహించినట్టుగా అయితే రాలేదు. ఇక నెక్స్ట్ ధనుష్ చేసే సినిమాపై కోలీవుడ్‌లో క్రేజీ అప్డేట్ వచ్చింది. ధనుష్ 55వ సినిమాగా ఒక క్రేజీ డైరెక్టర్‌తో సినిమా లాక్ చేసుకున్నాడు. అమరన్‌తో లాస్ట్ ఇయర్ సూపర్ హిట్ అందుకున్న రాజ్ కుమార్ పెరియ సామితో ధనుష్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ధనుష్ 55వ సినిమాగా ఇది వస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బుట్ట బొమ్మ పూజా హెగ్దే నటిస్తుంది. కోలీవుడ్‌లో పూజా హెగ్దే వరుస ఆఫర్లు అందుకుంటుంది. తెలుగులో ఆమెకు సరైన ఛాన్స్‌లు లేకపోయినా కూడా తమిళ మేకర్స్ మాత్రం ఆమెను ఎంకరేజ్ చేస్తున్నారు. ఇప్పటికే కాంచన 4 తో పాటు జన నాయగన్‌లో నటిస్తున్న పూజా హెగ్దేకి ధనుష్ సినిమా ఆఫర్ కూడా మంచి బూస్టింగ్ ఇస్తుంది. డైరెక్టర్ రాజ్ కుమార్ అమరన్‌తోనే తన ప్రత్యేకమైన శైలి చూపించారు. ఒక దేశభక్తి కథను.. వీర జవాన్ స్టోరీతో కమర్షియల్ సక్సెస్ అందుకోవడం అన్నది అంత ఈజీ థింగ్ కాదు. ఈ విషయంలో రాజ్ కుమార్ ప్రతిభని మెచ్చుకోవాలి. శివ కార్తికేయన్‌తో అమరన్ తీసి వెంటనే ధనుష్ సినిమా ఛాన్స్ పట్టేశాడు రాజ్ కుమార్. ఐతే ధనుష్ కూడా వర్సటైల్ యాక్టర్ అతనితో కూడా ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్ట్ చేసే ఛాన్స్ ఉంది. ధనుష్ తో పూజా హెగ్దే జోడీ కడుతుండటంతో బుట్ట బొమ్మ ఫ్యాన్స్ కూడా హ్యాపీ అని చెప్పొచ్చు.

రాజ్ కుమార్ ధనుష్‌తో.. రాజ్ కుమార్ ధనుష్ తో ఎలాంటి సినిమా చేస్తాడు.. కుబేర, ఇడ్లీ కొట్టు తర్వాత ధనుష్ ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారన్న విషయంపై ఆడియన్స్‌లో ఆసక్తి మొదలైంది. అమరన్ తర్వాత ఈ కథ మీద ఏడాది పాటు పనిచేసిన రాజ్ కుమార్ ఫైనల్‌గా త్వరలో ధనుష్ సినిమా స్టార్ట్ చేయబోతు న్నారని తెలుస్తుంది. మరి ఈ సినిమా అమరన్ రేంజ్ సక్సెస్ అందుకుంటుందా దాన్ని మించి వర్క్ అవుట్ అవుతుందా అన్నది చూడాలి. ధనుష్‌తో సినిమా అంటే ఇటు తెలుగులో కూడా మార్కెట్ బాగుంటుంది. ఆల్రెడీ తెలుగు దర్శకులతో కూడా మరో సినిమా చేసేలా ధనుష్ డిస్కషన్స్ ఉన్నట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ విషయాలు త్వరలో తెలుస్తాయి. ఐతే రాజ్ కుమార్ సినిమాతో మాత్రం ధనుష్ మరోసారి తన వర్సటాలిటీ చూపించేలా చేస్తున్నాడని తెలుస్తుంది. ధనుష్ ఫ్యాన్స్ ఈ సినిమాపై సూపర్ ఎగ్జైటెడ్‌గా ఉన్నారు.


# అనిల్ స్పీడు చూసి ఆశ్చర్యపోవాల్సిందే!



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి హీరోగా హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. చిరూ టైమింగ్‌కు అనిల్ రావిపూడి రైటింగ్, దానికి వెంకటేష్ కూడా తోడైతే ఆ కాంబినేషన్ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక అసలు విషయానికొస్తే తెలుగు సినిమా స్థాయి విపరీతంగా పెరిగిన నేపథ్యంలో స్టార్ హీరోలు చేసే ప్రతీ సినిమాకీ ఎంతో టైమ్ పడుతూ వస్తుంది. ఏళ్లకు ఏళ్లు సినిమాలు సెట్స్‌లోనే ఉంటున్నాయి. కానీ అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేసే ఏ హీరో అయినా సరే తన సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది. సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లడమే ఆలస్యం ఎంతో వేగంగా సినిమాలను పూర్తి చేస్తారు అనిల్ రావిపూడి. ఇప్పుడు మన శంకరవరప్రసాద్ గారు సినిమాను కూడా అనిల్ అంతే వేగంగా పూర్తి చేస్తున్నారు. ఉగాదికి పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్‌ను జరుపుకుంటుంది.

అందులో భాగంగానే ఆల్రెడీ ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ ఆల్మోస్ట్ పూర్తైనట్టు సమాచారం. మన శంకర వరప్రసాద్ గారు సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇప్పుడో అప్డేట్ తెలుస్తోంది. మరో రెండు పాటలు, రెండు ఫైట్స్ సీక్వెన్స్‌లు మినహా మన శంకరవరప్రసాద్ గారు షూటింగ్ మొత్తం పూర్తైందని తెలుస్తోంది. ఆ రెండు సాంగ్స్‌లో ఓ సాంగ్ చిరంజీవి, వెంకటేష్‌పై తెరకెక్కనున్నారు. చూస్తుంటే అనిల్ బ్యాలెన్స్ షూటింగ్‌ను కూడా చాలా త్వరలోనే పూర్తి చేసి ఆ తర్వాత ప్రమోషన్స్‌పై ఫుల్ ఫోకస్ చేయడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. అనిల్ స్పీడు చూసి అందరూ ఆశ్చర్యపోతూ ముక్కున వేలేసుకుంటున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే.

# ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్



రష్మిక మందన్న.. ప్రస్తుతం ఈమె దూకుడు చూస్తుంటే ఎంతటి వారికైనా ఆశ్చర్యం వేయక మానదు. వరుస పెట్టి సినిమాలు ప్రకటిస్తూ.. ఆ సినిమాలతో వందల కోట్ల క్లబ్లో చేరుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటివరకు ఏ హీరోకి కానీ ఏ హీరోయిన్‌కి కానీ సాధ్యం కానీ రికార్డులను క్రియేట్ చేస్తూ అతి చిన్న వయసులోనే "ఇండియన్ బాక్స్ ఆఫీస్ గోల్డెన్ లెగ్"గా పేరు దక్కించుకుంది రష్మిక మందన్న. తన నటనతో కమర్షియల్ సక్సెస్‌లు అందుకోవడమే కాకుండా అద్భుతమైన పాత్రల ఎంపికతో తనకంటూ ఒక అభిరుచిని ఏర్పరచుకుంది. ముఖ్యంగా రష్మిక ఏదైనా పాత్ర చేస్తోంది అంటే కచ్చితంగా అది జనాలలోకి వెళ్తుంది అనే నమ్మకం ఆడియన్స్‌లో కూడా పెరిగిపోయింది. అలా తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా.. ఛలో సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కిరిక్ పార్టీ అనే సినిమాతో తన నటన జీవితాన్ని ఆరంభించింది. ఆ తర్వాత పలు చిత్రాలు చేస్తూ వచ్చిన ఈమెకు సుకుమార్ – అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప సినిమాతో అదృష్టం పట్టుకుంది అని చెప్పాలి. ఆ తర్వాత చేసిన పుష్ప2, యానిమల్, ఛావా, సికందర్, కుబేర, థామా అంటూ వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా వందల కోట్ల కలెక్షన్స్ వసూలు చేసి రికార్డు సృష్టించింది. మరి ఏ సినిమాకు ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయం ఇప్పుడు ఒకసారి చూద్దాం. దేశవ్యాప్తంగా.. పుష్ప సినిమాతో రూ.370 కోట్లు, పుష్ప 2 సినిమాతో రూ.1469.95 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించిన రష్మిక.. ఆ తర్వాత వచ్చిన యానిమల్ సినిమాతో రూ. 556 కోట్లు వసూలు చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది మొదట్లో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ తో కలిసి ఛావా సినిమా చేసిన రష్మిక.. ఈ సినిమాతో దాదాపు 800 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ సరసన సికందర్ మూవీ చేసింది. అయితే ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద సుమారుగా 200 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. ఇక తర్వాత తెలుగులో ధనుష్ – నాగార్జున కలయికలో శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కుబేర సినిమాలో కూడా హీరోయిన్గా నటించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద 130 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసింది. రీసెంట్‌గా దీపావళి సందర్భంగా బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలసి థామా సినిమా చేసింది. ఈ సినిమా కూడా సుమారుగా 100 కోట్ల క్లబ్లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక దీన్ని బట్టి చూస్తే పుష్ప సినిమాతో మొదలైన రష్మిక విజయపరంపర వరుస చిత్రాలతో.. 100 కోట్ల క్లబ్లో చేరుతూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇలా మొత్తంగా 6 చిత్రాలతో వరుసగా 100 కోట్ల క్లబ్లో చేరుతూ డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకుంది రష్మిక మందన్న. ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈమె.. మరొకవైపు మైసా, రెయిన్బో చిత్రాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. ఏది ఏమైనా ఈ వరుస విజయాలు.. కలెక్షన్లను బట్టి చూస్తే రష్మికను ఇండియన్ బాక్సాఫీస్ గోల్డెన్ లెగ్ అనడంలో సందేహం లేదని పలువురు కామెంట్లు చేస్తున్నారు.

# తుఫాన్ సేవలకు గౌరవం

## - సీఎం చేతుల మీదగా అవార్డు అందుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్త పేట నియోజకవర్గం, అమరావతి, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకుం టూ, సహాయక చర్యల్లో ముందుండి సేవలందించిన ప్రజాప్రతి నిధులు, అధికారులు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించింది. ఈ నేపథ్యంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా అవార్డును ప్రదానం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో బండారు సత్యానందరావు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, పునరావాస చర్యల్లో కీలక పాత్ర పోషించారు. ప్రజలతో నేరుగా మమేకమై, ప్రతి బాధితుడికి అండగా నిలిచిన ఆయన సేవలను సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ప్రజా సేవే నా ధ్యేయం. ఈ గుర్తింపు సీఎం ఇచ్చిన ప్రోత్సాహం మాత్రమే కాదు, ఇది నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నది" అన్నారు. తుఫాన్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సేవలను ప్రభుత్వం భవిష్యత్తులో కూడా గుర్తించి ప్రోత్సహిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు భేష్

## - ఎంపీ హరీష్‌కు కితాబు ఇచ్చిన సీఎం చంద్రబాబు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో నీ భేష్ అంటూ అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కితాబు ఇచ్చారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన ముందస్తు చర్యలకు అధికారులను సమన్వయం చేయడం, అలాగే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని తీర ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే లతో కలసి గ్రామస్తులకు సూచించడంలో చురుగ్గా వ్యవహరించడంలో హరీష్ ముందున్నారు. అలాగే తుఫాన్ తీరం దాటే సమయంలో మంగళవారం అర్ధరాత్రి వేళ అంతిర్వేది పునరావాసానికి చేరుకుని అక్కడ ఉన్న వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీ హరీష్ ను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. తనపై నమ్మకంతో గెలిపించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# సీఎం చేతుల మీదుగా తుఫాన్ ఫైటర్ ప్రశంసా పత్రం అందుకున్న పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**పి. గన్నవరం, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొని బాధితులను ముందస్తు పునరావాస కేంద్రాలు తరలించి సహాయ సహకారాలు అందించినందుకు గుర్తింపు పొందిన పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు తుఫాన్ ఫైటర్ ప్రశంస పత్రం ను అమరావతి. తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుంటారని, నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే గిడ్డిని అభినందించారు.



# 600 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

## - కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
## - డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ ఎల్ ఎస్ కాంతారావు

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపు తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా రోగులు సద్వినియోగం చేసుకోవాలి. అంధత్వ నివారణకు, గిరిజన సంక్షేమం మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందించడం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో ఎంపికైన 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను తయారు చేయించి, రెండు బ్యాచ్లుగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించి పలువురు రోగులకు కళ్ళ అద్దాలను అందించగా, నేడు ఈ కార్యక్రమం భద్రాచలంలోని ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంలో కొనసాగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించినారు. పుట్టుకతో వచ్చిన సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి చికిత్సకు ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రమునకు ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని, బాధితులకు ఉచితంగా మందులు, పౌష్టికాహారం, రవాణా ఖర్చులు, పరీక్షలు ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్నారని ఈ అవకాశాన్ని బాధితులు ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో-




ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి సహకారం, అనుమతితో మరియు ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం శ్రీబి. రాహుల్ సహకారం కంటి శస్త్ర చికిత్సా శిబిరములు నిర్వహించినామని, ఆరోగ్యశ్రీ పథకం రక్తనిధి కేంద్రమునకు వర్తింపజేయబడిందని, వారికి ధన్యవాదాలు తెలిపినారు. 168 మారుమూల గ్రామాల నుండి పేద రోగులు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందినారని డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్య నారాయణ, జి.రాజారెడ్డి, డా.పి.ఎస్.ఆర్. చంద్రప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ రన్ కార్యక్రమంలో పాల్గొన్న సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ సి సి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ - విజయనగరం జిల్లా పరిపాలన విభాగం ఆధ్వర్యంలో భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని సర్దార్ @ 150 యూనిటీ రన్ నిర్వహించింది. విజయనగరం పోలీస్ బ్యారెక్స్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుండి ఉదయం 8:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయనగరం ఎం పి కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ప్రారంభమైంది. గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఇ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ జెండా ను ఊపి ఈ కార్యక్రమం ను ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, ఎస్పి ఎ.ఆర్. దామోదర్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. యూనిటీ రన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాల స్ఫూర్తితో జాతీయ సమైక్యత మరియు ఐక్యత సందేశాన్ని ప్రచారం చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్




సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు, కళాశాల కు చెందిన 100 మంది ఎన్ సి సి కేడేట్లు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 6వ తరగతి విద్యార్థిపై లైంగిక దాడికి పాల్పడ్డ జనసేన నాయకుడు రాయపు రెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబి)ని వెంటనే అరెస్టు చేయాలి బీఎస్పీ డిమాండ్



**డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, (రాజధాని వార్తలు):** ఐ పోలవరం మండలం బాణాపురం గ్రామంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి పై లైంగిక దాడి చేసిన రాయపు రెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబి) ను వెంటనే అరెస్టు చేయాలని, బాధితు కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసులు అండగా ఉండాలని నిందితులు ఎంతటి వారైనా కుల, రాజకీయ ఒత్తిళ్లు కు తావు లేకుండా మైనర్ బాలికపై అత్యాచారం (లైంగిక దాడి) చేసిన రాయపరెడ్డి సత్య వెంకటకృష్ణను (బాబి) పోలీసులు అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ బి.ఎస్.పి అమలాపురం నియోజకవర్గఇంచార్జి పొలమూరి మోహన్ బాబు పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

# వి.ఎస్.యూ విద్యార్థిని యన్.బేబీకి డాక్టరేట్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థిని యన్. బేబీకి డాక్టరేట్ లభించింది. మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ ఆచార్య సుజా ఎస్. నాయర్ పర్యవేక్షణలో ఆమె తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. యన్. బేబీ "A STUDY ON INDIVIDUAL CHARACTERISTICS ON INTENTIONS TO PURSUE SOCIAL ENTREPRENEURSHIP BY MBA STUDENTS IN ANDHRA PRADESH" అనే అంశంపై తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, యన్. బేబీ చేసిన పరిశోధన మేనేజ్‌మెంట్ రంగంలో సమాజానికి ఎంతో ఉపయోగకరమైనదని ప్రశంసించారు. సామాజిక వ్యాపారం వైపు యువతను ప్రోత్సహించే విధంగా ఆమె పరిశోధనలో విలువైన ప్రతిపాదనలు ఉన్నాయని కొనియాడారు. విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకువచ్చిన యన్. బేబీకి మరియు మార్గదర్శకురాలు ఆచార్య సుజా ఎస్. నాయర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టరేట్ పొందిన యన్. బేబీని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి సుజయ్ కుమార్, పరీక్షల నియంత్రకుడు డాక్టర్ ఆర్ మధుమతి, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా. జి శ్రవంతి, డాక్టర్ పి చెంచురెడ్డి, డాక్టర్ జె. విజేత, ఇతర బోధన సిబ్బంది మరియు పరిశోధన విద్యార్థులు అభినందించారు.

# సేవకులంలో వారికి వారే సాటి.. సామాజిక ఆధ్యాత్మిక, ఆరోగ్య కార్యక్రమంలో ముందడుగు

## - కష్టం వస్తే కదలి వచ్చేవారే కమలా రాజశేఖర్



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** సేవాగుణంలో వారికి వారే సాటి సామాజిక ఆధ్యాత్మిక, ఆరోగ్య కార్యక్రమాలలో ముందడుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమల రాజశేఖర్ జన్మదిన వేడుకలు నవతెలంగాణ- దుమ్ముగూడెం : సొంత లాభం కొంత మానుకుని పురుగు వారికి పాటుపడవోయ్ అన్నాడు ఓ మహాకవి... ఈ విధానాన్ని తూచా తప్పకుండా పాటించే కమల రాజశేఖర్ దంపతులు, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్య కార్యక్రమాలలో ఎదుటివారికి సాయం అందించడంలో ముందుంటారు. ఆది నుంచి సేవ తత్పరత కలిగిన ఈ దంపతులు అదే సేవా గుణంతో ముందుకు వెళుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన కమల రాజశేఖర్ తన వంతుగా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదల కష్టకాలంలో అండగా నిలుస్తూ ఏజెన్సీలో విస్తృత సేవలు అందిస్తున్నారు. కమలా రాజశేఖర్ జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కమల రాజశేఖర్ దంపతులను శాలువాతో సత్కరించి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రామలింగం, సభ్యులు సత్తిబాబు, సూర్యనారాయణ, ఉమా శంకర్ నాయుడు, ఆడ బాల వెంకటేశ్వరరావు, బండారు శరత్ బాబు, గంట కృష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు తదితరులు ఉన్నారు.

# వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డి తల్లిగారు వేమిరెడ్డి శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా విపిఆర్ సిబ్బంది నెల్లూరు పరిధిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శనివారం నగరంలోని ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్, బి వి నగర్‌లో ఉన్న వాత్సల్య సంస్థలో అభాగ్యులకు అన్నదానం చేశారు. అనంతరం గీతామయి వృద్ధుల ఆశ్రమం, చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టుల నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్యామలమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. శ్యామలమ్మ జిల్లాకు మంచి నేతను, మనసున్న మహానుభావుడిని ఇచ్చిందన్నారు. తల్లి ఆశయ సాధనకు విపిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు మేలు

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - డీసీ పల్లిలో పింఛన్లు అందజేసిన కలెక్టర్**





**డీసీ పల్లి, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికంగా భరోసా కలుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో కలిసి కలెక్టర్ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు.

ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా పింఛన్లు అందిస్తున్నామని, ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ చేసి నూరు శాతం పింఛన్లు మొదటిరోజే పూర్తయ్యేలా జిల్లా అధికారులు, సచివాలయాల సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ. 4వేలు నుంచి రూ. 15వేల వరకు అందిస్తున్న పింఛన్ సొమ్ము వలన లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

**మొంథా తుపానులో జిల్లా యంత్రాంగం పనితీరు భేష్**

జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. తుపాను సమయంలో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన పెద్దగా నష్టం జరగలేదన్నారు. జిల్లాలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారన్న కలెక్టర్, ఇది అందరికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాతూరు శ్రీనివాసులు రెడ్డి భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాతూరు శ్రీనివాసులు రెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాతూరు శ్రీనివాసులు రెడ్డి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హుటాహుటిన విడవలూరులోని ఆయన నివాసానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం దివంగత శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తమ ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. రైతు సమస్యలపై చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించిన చేసిన శ్రీనివాసులు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరా లని ఆమె భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి స్థానిక నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డి పాళెం మార్కెట్ త్వలోనే ప్రారంభిస్తాం

**- పి4 విధానంలో మార్కెట్ నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు**
**- గ్రేడ్ 2 హెూదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది - బుచ్చి మార్కెట్ తరహాలోనే దాతల సహకారంతో పి4 విధానంలో కోవూరులో మార్కెట్ నిర్మాణం చేపడతాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో పి4 విధానం ద్వారా మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు వచ్చిన తేజూ డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డి గారిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అభినందించారు. బుచ్చి పట్టణంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్ ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న బుచ్చి పట్టణ ప్రజావసరాలను దృష్ట్యా మార్కెట్ విస్తరణ చేపట్టామన్నారు.

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ గార్ల చేతుల మీదుగా త్వరలోనే నూతన మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. గతంలో 24 షాపులు వున్న మార్కెట్ కాంప్లెక్స్ లో ఇప్పుడు కొత్తగా 61 షాపులు నిర్మించడంతో మున్సిపాలిటీకి ఆదాయం పెరగడంతో పాటు 40 మందికి ఉపాధి దొరికిం దన్నారు. గ్రేడ్ 2 హెూదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ కాంప్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం తరహాలోనే కోవూరులో కూడా పి4 విధానం ద్వారా నూతన మార్కెట్ నిర్మాణం చేపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న బుచ్చి మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, తేజూ డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, పార్టీ సమన్వయ కర్త కోడూరు కమలాకర్ రెడ్డి పట్టణ టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

**- అమరజీవి విగ్రహానికి ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు నివాళి**








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ప్రాంగణంలో స్వాతంత్ర్య సమర యోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు అర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ప్రాంగణంలోని అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, "అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం అహింసా మార్గంలో పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు," అని కొనియాడారు. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. "పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల ఐక్యతకు చిహ్నం," అని ఆయన పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ప్రేరణ కావాలని పిలుపునిచ్చారు. అమరజీవి కలలు కన్న రాష్ట్రాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని అన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు సామాజిక సేవలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని ఉపకులపతి ఆకాంక్షించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ, "అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఆంధ్రుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన ఆత్మస్ఫూర్తిని స్మరించుకుంటూ మనం రాష్ట్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ఆచార్య సుజా ఎస్ నాయర్ , ఆచార్య టి వీరారెడ్డి, డాక్టర్ పి.చెంచురెడ్డి, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయశంకర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎస్ బి సాయి నాద్, డాక్టర్ శంకర్, డిన్ సి డి సి డాక్టర్ యం హుస్సేనయ్య, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి సుజయ్ కుమార్, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీలో పలువురికి పదవులు



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** వైఎస్సార్సీపీ అధి నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జిల్లాకు చెందిన పలువురిని వివిధ పదవుల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా కోవూరు నియోజవర్గం బుచ్చిరెడ్డి పాలెం మండలానికి చెందిన నాగిరెడ్డి మధుసూదన్రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన అంబటి కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం : టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి



**డక్కిలి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు పేరు గుర్తొస్తుంది. సంక్షేమం, సుసంపన్నతకు మారు పేరుగా ఆయన పాలన నిలిచిందని డక్కలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాటుమడుగు గ్రామ పరిధిలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, నాయకులతో కలిసి ఇళ్లింటి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ప్రజల యోగక్షేమాలు విచారించి, గ్రామస్థులతో స్థానిక సమస్యలపై చర్చించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చేసిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. "సూపర్ సిక్స్ కార్యక్రమం సాఫీగా సాగుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోంది. నెల మొదటి తేదీ ఆదివారం వచ్చినా ముందురోజే పెన్షన్లు అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంక్షేమ పాలనకు నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. మొంథా తుఫాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా చాతుర్యంతో అధికారులను అప్రమత్తం చేసి తక్షణ నష్ట నివారణ చర్యలు చేపట్టారన్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలతో టిడిపి నాయకులు పోటీలు పడి తుఫాను సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. "నెలలో ఒకరోజు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తే మరింత ఫలితాలు కనిపిస్తాయి" అని కోటేశ్వరరెడ్డి తన వివక్తిగత అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పర్యటన





**కరప, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాన్ ప్రభావంతో కరప మండల పరిధిలో విస్తృతంగా దెబ్బతిన్న వరి పంటల పరిస్థితిని కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) స్వయంగా పరిశీలించారు. అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జెడ్.భావవరం, కొరిపల్లె గ్రామాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట తుఫాన్ నీటిలో మునిగిపోవడం చాలా బాధాకరం. రైతుల కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది. తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లాం. ప్రతి ప్రభావిత రైతుకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని తెలిపారు.

ఈ పర్యటనలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, జనసేన నాయకులు బొత్తుల సతీష్, మార్కండేయులు, ఎర్రమట్టి శ్రీనివాస్, ముత్యాలరావు, కురుకూరి గోపాలకృష్ణ, కందెల్ల వీరబాబు, సవరపు సత్తిబాబు, గుబ్బల భాస్కరరావు, పసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆందోళన
## - న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమణ






**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో హత్యకు గురైన కంచిపల్లి శ్రీనివాస్ కుటుం బానికి న్యాయం చేయాలని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బాధితుని కుటుంబ సభ్యులు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు.

శ్రీనివాస్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొంకాపల్లి వద్ద రహదారిపై బైఠాయించి బాధితుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులతో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, తమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దున్నాల దుర్గ, కంచిపల్లి అబ్బులు పలువురు నేతలు ఆందోళనకారులతో చర్చలు జరిపారు. హత్య కేసు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారని ప్రత్యేక బృందాలతో గాలింపు చేపడుతున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని బాధితుల కుటుం బానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్, పట్టణ సిఐపి వీరబాబు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎస్వీ ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేఖ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని జాతీయ ఐక్యత దినోత్సవంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా మొట్టమొదటి భారతదేశం హోం శాఖ మాత్యులు గా ఎన్నో సంస్కరణలు చేపట్టారని అలాగే పౌరులకు ప్రాథమిక హక్కులు ఎంత ముఖ్యమో వాటిని కాపాడవలసినటువంటి బాధ్యత కూడా అంతే ముఖ్యమని సర్దార్ వల్లభాయ్ పటేల్ చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు నేటి యువత అలాగే విద్యార్థులు ఆయన బాటలో పయనించాలని తద్వారా దేశానికి గుర్తింపు గౌరవం




తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బెజవాడ బుజ్జమ్మ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 హ్యాండ్ బాల్ క్రీడల్లో పదో తరగతి చదువుతున్న లహరి, అండర్ 17 నెట్ బాల్ తొమ్మిదో తరగతి చదువుతున్న మోక్షిత, అండర్ 14 నెట్ బాల్ తొమ్మిదో తరగతి చదువుతున్న సాహితీ, గీతిక ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం పిఈటి ఉపాధ్యాయురాలు ప్రవీణ బాబాయి చంద్రహాస వర్మ వర్ధంతి సందర్భంగా 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 రత్నం పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు



మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు క్రీడలపై మక్కువ చూపాలన్నారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న పి.ఈ టి ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan